epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక

SAMAYAM

సంపుటి : 18 సంచిక : 299 | ఎడిటర్ : విక్రం కుమార్ | సోమవారం 07, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

# 20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు




- బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం
- ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు
- ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం
- మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరిపోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు.

తరువాయి 2లో

## తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు

- ఉన్నత విద్యామండలి ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి? వాటిలో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తంగా 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపింది. వీటిలో కన్వీనర్ కోటా (70శాతం) కింద 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేస్తూ ప్రత్యేక జాబితాను విడుదల చేసింది. మరోవైపు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. అడ్మిషన్ల కోసం 95,654మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారని..

తరువాయి 2లో

## ప్రేగుల్లోని బ్యాక్టీరియాతో వ్యాధులకు చెక్..

## జపాన్ శాస్త్రవేత్తల కొత్త ఏఐ మోడల్

- ప్రేగుల్లోని బ్యాక్టీరియాను విశ్లేషించేందుకు జపాన్ శాస్త్రవేత్తల కొత్త ఏఐ మోడల్
- 'విబేయస్ఎంఎం' పేరుతో ప్రత్యేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపకల్పన
- క్యాన్సర్, ఊబకాయం, నిద్రలేమి వంటి వ్యాధులపై పరిశోధన
- వ్యాధులకు, బ్యాక్టీరియాకు మధ్య సంబంధాన్ని కచ్చితంగా గుర్తిస్తున్న ఏఐ
- టోక్యో విశ్వవిద్యాలయం పరిశోధకుల కీలక ముందడుగు

క్యాన్సర్, ఊబకాయం, నిద్రలేమి వంటి తీవ్రమైన వ్యాధులకు మన ప్రేగుల్లోనే పరిష్కారం దొరికే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రేగుల్లోని కోట్ల సంఖ్యలో ఉండే బ్యాక్టీరియాకు, మన ఆరోగ్యానికి మధ్య ఉన్న సంక్లిష్ట సంబంధాన్ని ఛేదించేందుకు జపాన్ శాస్త్రవేత్తలు

తరువాయి 2లో





2లో

## మోటార్లు ఎప్పుడు

## ఆన్ చేయాలో మాకు తెలుసు

- ప్రాజెక్టు లిఫ్టులపై ఈ నెల 11న ఎన్‌సీఐడబ్ల్యూఏఎం సమావేశంలో నిర్ణయిస్తాం
- కన్నెపల్లి పంప్‌హౌస్‌పై హరీశ్‌ది ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శ

## ఇది ప్రపంచంలోనే

## అందమైన గ్రామాల్లో ఒకటి: ఆనంద్ మహీంద్రా



- కేరళలోని కడమకుడి గ్రామంపై ఆనంద్ మహీంద్రా ప్రశంసలు
- భూమిపై ఉన్న అందమైన గ్రామాల్లో ఇదొకటని కితాబు
- ఈ డిసెంబర్‌లో కడమకుడిని సందర్శించనున్నట్లు వెల్లడి
- కొచ్చి పర్యటనలో భాగంగా ఈ గ్రామానికి వెళ్లనున్నట్లు ట్వీట్
- కొచ్చి నగరానికి కేవలం అరగంట దూరంలోనే ఈ గ్రామం

2లో

## యాదగిరిగుట్టలో తొలి ఏకాదశి వేడుక



2లో




## తెలుగు ప్రజలకు తొలి ఏకాదశి

## శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం

- ఎక్స్ వేదికగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నానన్న చంద్రబాబు
- సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని అకాంక్షించిన సీఎం

ఈరోజు తొలి ఏకాదశి సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

తరువాయి 2లో

# తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు

(మొదటి పేజీ తరువాయి)

76,494మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన ఓ ప్రకటనలో తెలిపారు. కన్వీనర్ కోటాలో బ్రాంచ్‌ల వారీగా అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు ఆన్ లైన్ లో పొందుపరిచారు

# ప్రేగుల్లోని బ్యాక్టీరియాతో వ్యాధులకు చెక్..
## జపాన్ శాస్త్రవేత్తల కొత్త ఏఐ మోడల్

ఒక వినూత్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థను అభివృద్ధి చేశారు. టోక్యో విశ్వవిద్యాలయం పరిశోధకులు రూపొందించిన ఈ కొత్త విధానం, భవిష్యత్తులో వ్యక్తిగత వైద్య చికిత్సలకు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. మానవ శరీరంలో కణాల కన్నా ఎక్కువగా, దాదాపు 100 ట్రిలియన్ల బ్యాక్టీరియా మన ప్రేగుల్లో నివసిస్తుంది. ఏ బ్యాక్టీరియా ఏ రసాయనాలను ఉత్పత్తి చేస్తుందో, వ్యాధుల సమయంలో ఈ సంబంధాలు ఎలా మారుతాయో అర్థం చేసుకోవడం ఇప్పటికీ శాస్త్రవేత్తలకు సవాలుగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు, టోక్యో యూనివర్సిటీ పరిశోధకులు 'విబేయస్‌ఎంఎం' (VBayesMM) అనే ప్రత్యేక బయేసియన్ న్యూరల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించారు. ఇది భారీ డేటాను విశ్లేషించి, వ్యాధులకు కారణమయ్యే కీలక బ్యాక్టీరియాలను కచ్చితంగా గుర్తిస్తుంది. ఈ పరిశోధనలో పాలుపంచుకున్న తుంగ్ డాంగ్ మాట్లాడుతూ... "నిద్రలేమి, ఊబకాయం, క్యాన్సర్ వంటి వ్యాధులపై జరిపిన అధ్యయనాల్లో మా ఏఐ వ్యవస్థ, ప్రస్తుతం ఉన్న పద్ధతుల కన్నా మెరుగైన ఫలితాలు ఇచ్చింది. ఇది కేవలం గణాంకాలను కాకుండా, నిజమైన జీవ సంబంధాలను కనుగొన్నట్లు రుజువైంది. ఈ సాంకేతికతతో, భవిష్యత్తులో మనకు మేలు చేసే రసాయనాలను ఉత్పత్తి చేయడానికి నిర్దిష్ట బ్యాక్టీరియాను పెంచడం లేదా వ్యాధులను నయం చేయడానికి ప్రత్యేక చికిత్సలను రూపొందించడం సాధ్యమవుతుంది" అని వివరించారు. ఈ ఏఐ ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఇచ్చే సమాధానాలపై ఉన్న అనిశ్చితిని కూడా తెలియజేస్తుంది. దీనివల్ల పరిశోధకులకు ఫలితాలపై మరింత నమ్మకం కలుగుతుంది.

# రేపు నెల్లూరులో మంత్రి లోకేశ్ పర్యటన..

రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నెల్లూరు నగరంలో జరిగే ప్రసిద్ధ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొననున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఈ వేడుకకు హాజరుకానుండటంతో పార్టీ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. అధికారికంగా విడుదలైన పర్యటన వివరాల ప్రకారం, మంత్రి లోకేశ్ సోమవారం ఉదయం తన పర్యటనను ప్రారంభిస్తారు. ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చెందిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో, ఆ తర్వాత సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్య బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొని, తన పర్యటనను ముగిస్తారు.

# టెక్నాలజీతో కొత్త ముప్పు..
## మీ మెదడును హ్యాక్ చేయొచ్చు!

మనిషి మెదడును హ్యాక్ చేయడం అనేది ఇప్పటివరకు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూశాం. కానీ, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఇది భవిష్యత్తులో నిజమయ్యే ప్రమాదం ఉందని న్యూరోసైన్స్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్రెయిన్‌కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీ ఈ సరికొత్త ముప్పునకు దారులు తెరుస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టెక్నాలజీతో ముప్పు ఎలా?**

ఆలోచనల ద్వారా కంప్యూటర్లు, ఇతర పరికరాలను నియంత్రించేందుకు బీసీఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. శరీరంలో అమర్చే ఇంప్లాంట్లు లేదా తలపై ధరించే సెన్సార్ల ద్వారా ఇది పనిచేస్తుంది. అయితే, ఈ సాంకేతికతే హ్యాకర్లకు ఒక ఆయుధంగా మారవచ్చని కార్నెల్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరించింది. హ్యాకర్లు మెదడు నుంచి కంప్యూటర్‌కు వెళ్లే డేటాను అడ్డగించి, మన ఆలోచనలను చదివే ప్రమాదం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాదు, మెదడుకు పంపే సిగ్నల్స్‌ను తారుమారు చేసి మన భావోద్వేగాలు, నిర్ణయాలు, ప్రవర్తనను కూడా ప్రభావితం చేయవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు, పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు వాడే డీప్ బ్రెయిన్ స్టిమ్యులేటర్లను హ్యాక్ చేసి, మెదడు పనితీరును మార్చేయగలరని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ గ్లోబల్ క్యాంపస్ నివేదిక పేర్కొంది.

**మానసిక స్వేచ్ఛకు గ్యారెంటీ ఏది?**

ఈ టెక్నాలజీ వల్ల 'న్యూరోప్రైవసీ'



అనే కొత్త సమస్య తెరపైకి వచ్చింది. మన మెదడులోని డేటా బయటకు తెలిస్తే, అనారోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత ఆలోచనలు బహిర్గతమవుతాయి. దీన్ని నిపుణులు 'కాగ్నిటివ్ లిబర్టీ' (మానసిక స్వేచ్ఛ) ఉల్లంఘనగా అభివర్ణిస్తున్నారు. ప్రతి వ్యక్తికి తమ ఆలోచనలపై పూర్తి నియంత్రణ, గోప్యత ఉండే హక్కును కల్పించాల్సిన అవసరం ఉందని టైమ్ నివేదిక నొక్కి చెప్పింది.

**పరిష్కారంగా 'న్యూరోసెక్యూరిటీ'!**

అయితే, ప్రస్తుతం విస్తృత స్థాయిలో 'మైండ్ కంట్రోల్' చేసేంత శక్తివంతమైన టెక్నాలజీ అందుబాటులో లేదని యునెస్కో కొరియర్ స్పష్టం చేసింది. అయినప్పటికీ, భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేందుకు నిపుణులు 'న్యూరోసెక్యూరిటీ' అనే కొత్త విభాగాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కంప్యూటర్లను కాపాడే సైబర్ సెక్యూరిటీ తరహాలోనే, మెదడుకు అనుసంధానించిన పరికరాలను ఎన్‌క్రిప్షన్, సురక్షిత ప్రోటోకాల్స్ ద్వారా రక్షించడమే దీని లక్ష్యం. బీసీఐ టెక్నాలజీ వైద్య రంగం నుంచి వినియోగదారుల చేతికి వస్తున్న తరుణంలో, కఠినమైన భద్రతా నియమావళి, నైతిక మార్గదర్శకాలు తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

# 20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు

(మొదటి పేజీ తరువాయి)

బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**నెట్‌వర్క్ లేని ఫోన్ల వంటివి...!**

సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (UNSC) వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. "20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం" అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. "సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల" వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.

**80 ఏళ్లుగా అప్‌డేట్ లేని వ్యవస్థలు**

ప్రతి వారం కృత్రిమ మేధ (AI) వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO), బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకులు (MDBs) వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

# ఇది ప్రపంచంలోనే అందమైన గ్రామాల్లో ఒకటి: ఆనంద్ మహీంద్రా

ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో ఎంతో చురుకుగా ఉంటారు. ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకుంటూ నెటిజన్లను ఆకట్టుకుంటారు. తాజాగా ఆయన కేరళలోని ఒక అందమైన గ్రామంపై చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. కొచ్చి నగరానికి సమీపంలో ఉన్న కడమకుడి అనే గ్రామాన్ని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. భూమి మీద ఉన్న అత్యంత సుందరమైన గ్రామాలలో కడమకుడి ఒకటిగా తరచూ జాబితాలో నిలుస్తుందని ఆనంద్ మహీంద్రా తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అంతేకాదు, ఈ గ్రామాన్ని సందర్శించాలని తాను ఎప్పటినుంచో అనుకుంటున్నానని, తన బకెట్ లిస్ట్‌లో ఇది ఉందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో ఒక వ్యాపార పర్యటన నిమిత్తం కొచ్చి వెళ్తున్నానని, ఆ నగరానికి కేవలం అరగంట ప్రయాణ దూరంలోనే కడమకుడి ఉందని, కాబట్టి ఈసారి తప్పకుండా ఆ గ్రామాన్ని సందర్శిస్తానని ఆయన వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా ట్వీట్‌తో ఈ ప్రాంతం మరోసారి వార్తల్లో నిలిచింది.

*** కడమకుడి ప్రత్యేకతలు.. చేరుకోవడం ఎలా?**

కడమకుడి అనేది కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో, కొచ్చి నగర శివార్లలో ఉన్న చిన్న చిన్న దీవుల సమూహం. ఇక్కడి ప్రశాంతమైన కాలువలు, పచ్చని వరి పొలాలు, చేపల పెంపకం, తాటి కల్లు గీత వంటి గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఎర్నాకుళం నుంచి వరపుళ వెళ్లే బస్సులో ఎక్కి ఎస్‌ఎన్‌డీపీ జంక్షన్ బస్ స్టాప్‌లో దిగాలి. అక్కడి నుంచి ఆటోలో కడమకుడి వెళ్లవచ్చు. లేదంటే, కొచ్చి లేదా సమీప నగరాల నుంచి నేరుగా ట్యాక్సీలో కూడా ప్రయాణించవచ్చు.

## తెలుగు ప్రజలకు తొలి ఏకాదశి
# శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు తొలి ఏకాదశి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. "తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తున్నాను. సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడి పంటలతో రాష్ట్రం శోభాయమానంగా విలసిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

# మోటార్లు ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు

హైదరాబాద్: ప్రతి ఏటా జులై నెల చివర్లో లేదా ఆగస్టు 1న కల్వకుర్తి మోటార్లకు స్విచ్ ఆన్ చేసి వానాకాలం పంటలకు నీరందిస్తారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈసారి కూడా ఇదే విధానం అమలవుతుందని, రైతులు సందేహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు పదేపదే మాట్లాడటం వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర ఉందని ఆక్షేపించారు. గోబెల్స్‌కు మించి అబద్ధాలను ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటుగా మారిందన్నారు. కల్వకుర్తి లిఫ్టు ఎప్పుడు ఆన్ చేయాలో తమకు తెలుసని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. "2019లో ఆగస్టు 11న, 2020లో ఆగస్టు 31న, 2021లో ఆగస్టు 15న, 2022లో జులై 13న, 2023లో ఆగస్టు 6న కల్వకుర్తి పంపులను ఆన్ చేశారు. గతేడాది జులై 27న స్విచ్ ఆన్ చేశారు. ఈనెల 11న జరిగే స్టేట్ లెవల్ కమిటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ వాటర్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ (ఎస్‌సీఐడబ్ల్యూఏఎం) సమావేశంలో తీసుకునే నిర్ణయాల ఆధారంగా అన్ని సాగునీటి ప్రాజెక్టులు, ఆయకట్టుకు ప్రణాళిక సిద్ధమవుతుంది. రైతుల అవసరాలు, నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రాజెక్టుల్లో నీటిని ఎప్పుడు విడుదల చేయాలి. ఎంత ఆయకట్టుకు సాగునీరు అందించాలి.. ఎంత సమర్థంగా నీటిని వాడుకోవాలి అన్న అంశాలపై ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది.

*** కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరంలేదు**

కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటి విడుదలపై హరీశ్‌రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరం మాకు లేదు. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రంలోకి వదిలి ప్రజాధనాన్ని వృథా చేసిన విషయం మరిచిపోయారా? కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గర కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారం.., అక్కడి నుంచి సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలి. ఆ మూడు బ్యారేజీలు తప్పుడు సాంకేతిక పరిజ్ఞానం, ఆకృతితో గత ప్రభుత్వం నిర్మించింది. ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించింది. భారత రాష్ట్ర సమితి అసమర్థత, నిర్లక్ష్యంతో మేడిగడ్డ కుంగిపోయింది. అన్నారం, సుందిళ్ల ప్రమాదకరంగా మారాయి. ఎన్‌డీఎస్‌ఏ సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులపై తగిన నిర్ణయం తీసుకుంటుంది. కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా తరలించడం వెనక నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ కుట్ర బయటపడింది. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచడం, రాయలసీమ ఎత్తిపోతల ద్వారా నీటిని ఏపీ మళ్లించుకునే కుట్రలకు భారత రాష్ట్ర సమితి చాటుగా సహకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి. దేశ చరిత్రలో ఒకే ఏడాది 283 లక్షల టన్నుల ధాన్యం సాధించిన రికార్డు మా సర్కారుది. ఇప్పటికైనా హరీశ్‌రావు అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలి" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టలో తొలి ఏకాదశి వేడుక

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్టలో తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం పూజలు విశేషంగా కొనసాగాయి. ప్రధానాలయంలో ఆళ్వారులతో కూడిన మహాముఖ మండపంలో యజ్ఞమూర్తులను కొలుస్తూ, ఏకాదశి వేడుకగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఆలయ ఈవో వెంకట్రావు, ధర్మకర్త నరసింహమూర్తి తదితరులు పాల్గొని ఆశీస్సులు పొందారు. దర్శనమూర్తులకు సువర్ణ పుష్పార్చన జరిపారు. పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలోనూ ఏకాదశి వేడుక చేపట్టారు. భక్తులతో క్షేత్ర పరిసరాలు కోలాహలంగా మారాయి. దైవదర్శనానికి భక్తులు బారులు తీరారు.

# 11 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు ఏం చేసింది?

*** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు మంత్రి పొన్నం లేఖ**

హైదరాబాద్: కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర నష్టం చేస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో, మరోవైపు విభజన హామీల్ని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు శనివారం రాసిన లేఖపై పొన్నం స్పందించారు. 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్రం తెలంగాణకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు రామచందర్‌రావుకు ఆదివారం లేఖ రాశారు. "ఐటీఐఆర్‌ను రద్దు చేసి యువతకు ఉద్యోగాలు రాకుండా అన్యాయం చేశారు. మూసీ ప్రక్షాళనకు రూపాయి నిధులిచ్చారా? 60 ఏళ్లు దాటిన సన్న, చిన్నకారు రైతులకు పింఛన్లు ఇస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేటికీ ఎందుకు అమలు చేయలేదు? పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతామన్న హామీని అమలు చేయలేదు. తెలంగాణ నుంచి భాజపా ఎంపీలు ఎనిమిది మంది ఉన్నారు. వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా.. ఏం సాధించారు? రైళ్లలో రాయితీల్ని ఎత్తేశారు. 11 ఏళ్లలో దేశంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని దుస్థితి మీది కాదా?" అని పొన్నం ప్రశ్నించారు. గంగా ప్రక్షాళన కోసం కేంద్రం 8 ఏళ్లలో రూ.10,792 కోట్లు మంజూరు చేసిందని, మరో 36నదుల ప్రక్షాళనకు రూ.6 వేల కోట్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా అందులో మూసీ లేదని ఆక్షేపించారు.



## నకిలీ మందులు పై మెడికల్ షాపులపై దాడులు

హైదరాబాద్, జూలై 06 (సమయం న్యూస్) : డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, సన్ ఫార్మా లాబొరేటరీస్ లిమిటెడ్ తయారు చేసినట్లు తప్పుగా చెప్పుకునే నకిలీ డ్రగ్ (నకిలీ వెర్షన్) 'లెవిపిల్ 500' టాబ్లెట్లు (లెవెటిరాసెటమ్ టాబ్లెట్లు 500 mg) స్వాధీనం చేసుకుంది. సమాచార సమాచారం ఆధారంగా DCA నిర్వహించిన దాడులలో, హైదరాబాద్‌లోని కవాడిగూడ మరియు కరీంనగర్‌లో మార్కెట్‌లో 'లెవిపిల్ 500' టాబ్లెట్ల నకిలీ వెర్షన్ చలామణిలో ఉన్నట్లు కనుగొనబడింది. హైదరాబాద్‌లోని కవాడిగూడలోని SBI కాలనీలో ఉన్న అరవింద్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ మరియు కరీంనగర్‌లోని డాక్టర్స్ స్ట్రీట్‌లోని సాయి నగర్‌లో ఉన్న వేణు మెడికల్ ఏజెన్సీలపై జరిగిన దాడులలో నకిలీ మందులు స్వాధీనం చేసుకున్నారు. లెవిపిల్ 500 టాబ్లెట్ అనేది మూర్ఛలో ఫిట్స్ చికిత్సకు ఉపయోగించే యాంటీ ఎపిలెప్టిక్ ఔషధం.





## జిల్లాలో కస్తూర్బా గాంధీ విద్యాలయాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

* సకల సౌకర్యాలతో ప్రత్యేకతను చాటే విధంగా కేజీబీవీల మౌలిక వసతులు మెరుగు
* నాణ్యమైన మెనూ, గుణాత్మక విద్య ప్రమాణాలు మెరుగుకై కృషి
* బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి మరే ఇతర వ్యవసాయ పనులకు పంపవద్దు తల్లిదండ్రులకు కలెక్టర్ విజ్ఞప్తి
* విద్యార్థినులతో కలిసి సహ పంక్తి భోజనం చేసిన కలెక్టర్



మెదక్, జులై6 (సమయం న్యూస్) : జిల్లాలో కస్తూరిబా గాంధీ విద్యాలయాల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ వెల్దుర్తి మండలం లో విస్తృతంగా పర్యటించి కస్తూరిబా గాంధీ విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయాలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నూతన హంగులతో తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని దానికి అనుగుణంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. యూనిఫామ్, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ రివైజ్ డైట్ మెనూ, ఈ సౌకర్యాలు అన్ని విద్యార్థులకు అందిస్తున్నామని నాణ్యమైన మెనూ, గుణాత్మక విద్య ప్రమాణాలు మెరుగుకై కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, విద్యార్థులు కూడా ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభావంతులైన వారు ఉన్నారని, రానున్న రోజుల్లో వారి విజయాలను కాంక్షిస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రభుత్వం సకల సౌకర్యాలను మెరుగుపరుస్తుందని తెలిపారు గుణాత్మక విద్య కై 7, 8, 9 తరగతుల వారికి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని అమలు చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేసి చదవడం రాయడం, గణితంలో ఉన్న సమస్యలను నివృత్తి చేయడం, చర్యలు చేపట్టామన్నారు. బడి ఈడు పిల్లలందరూ వ్యవసాయ పనులు గాని, మరే ఇతర పనులకు పిల్లలు పంపవద్దని ప్రతి ఒక్క విద్యార్థిని బడికి పంపించి విద్యాబుద్ధులు చెప్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## నేటితరం యువతకు ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రావ్

* పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, జూలై 6, సమయం న్యూస్ : నేటితరం యువతకు, ప్రజా ప్రతి నిధులకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సమసమాజ స్థాపనకు కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని అన్నారు. ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునె బాబూ జగ్జీవన్ రామ్ స్వతంత్ర సంగ్రామం తోపాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షునిగా ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అణగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్య నారాయణ, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, పృథ్వీరాజ్, చంద్ర శేఖర్, శ్రీరాములు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలి

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జులై 6 (సమయం న్యూస్) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నేడు ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలి

* MRPS జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క పల్లి రాజు మాదిగ

రాయపోల్, జూలై6: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30 ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకొని ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి,కో ఇంచార్జి ముక్క పల్లి రాజు మాదిగ అన్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన దుబ్బాక లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయం, ధర్మం మాదిగల పక్షాన ఉన్నది కనుకనే ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9% రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను ప్రతి శాఖ అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నేడు ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి ఇస్తారుగల్లా ఎల్లం, ఎంఆర్పిఎస్ దుబ్బాక మండలం అధ్యక్షులు దొమ్మట జోగయ్య మాదిగ, చెక్కపల్లి రాజమల్లు దుబ్బాక BJR సంఘం అధ్యక్షులు మరాఠీ బాబు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

పటాన్ చెరు(జిన్నారం), జూలై 6, సమయం న్యూస్ : పటాన్చెరు నియోజక వర్గంలోని జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 124వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యులని అన్నారు.1951లో భారతీయ జన సంగ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దోమడుగు రమేష్, శ్రీనివాస్, రమణ సింగ్, మహేష్ యాదవ్, సీతరాజు, బుక్క బిక్షపతి, ప్రవీణ్, రాజు, వికాస్ సింగ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ధ్యేయం

* పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జూలై 6 (సమయం న్యూస్) : నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పం అని ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు ఆది వారం రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ (రాం నగర్)ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి)చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇళ్లు మంజూరు చేయగా ఇంకా అర్హులు ఉంటే మరిన్ని ఇళ్లను తీసుకువస్తానని తెలిపారు.అర్హుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఎంపిక చేయాలని కోరారు.పూర్తి స్థాయి పట్టణ ప్రాంతంగా ఉన్న వరంగల్ నియోజవర్గంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జాప్యంగా ఉందని అధికారులు మరింత వేగవంతం చేయాలని కోరారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళారులని నమ్మవద్దని సూచించారు. పసలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం చేస్తున్న పనులకు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని విద్యారంగంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నూతన విద్యావిధానం అమల్లోకి తీసుకురావాలని 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తే వ్యతిరేకిస్తున్న నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే కోరారు.దశాబ్ద కాలంగా అభివృద్ధి నోచుకొని నియోజవకర్గంలో ఒక్కొక్కటిగా అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట



జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, బాలు నాయక్, రాములు, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్,వీరు, సాయి మరియు కాలనీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



కొత్తగూడెం, జూలై 6 (సమయం న్యూస్): కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మరియు ఎస్ ఆర్ టి, మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంత్రి పొంగులెటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తొలిఏకాదశి రోజున ఆడ బిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామం. ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దన్నారు. రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదన్నారు. ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుంది. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు మంజూరు చేశామన్నారు. ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులు వడివడిగా ని ర్మించుకుంటున్నారన్నారుభవిష్యత్తులో గుడి లేని గ్రామం ఉంటుందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదని పేర్కొన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారుఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదనీమొత్తం రూ. ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేయడం జరుగుతుందనీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు, అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ. 21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి దేశానికి తెలంగాణా ఆదర్శంగా నిలిచిందన్నారు. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా పేరుతో టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. ఆనాటి ప్రభుత్వం వారి సౌలభ్యం, వారి ప్రయోజనాల కోసం పథకాలు ప్రవేశ పెట్టుకుందనీ కానీ ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం ప్రజా శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుందన్నారు.



## ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

*** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు (అమీన్ పూర్), జూలై 6, సమయం న్యూస్ : ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వ హించిన రజత కవచ అలంకరణ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ పరిధిలో గల హనుమాన్ దేవాలయాన్ని దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, జిన్నారం మాజీ జెడ్పిటిసి సభ్యులు కోలాన్ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, రాములు, గోపాల్, ప్రమోద్ రెడ్డి, రవి గౌడ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి స్తంభాల దేవస్థానంలో
# తొలి ఏకాదశి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ, జూలై6 (సమయం న్యూస్) : ఈ రోజు పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి గారు తో కలిసి హనుమకొండలోని ప్రసిద్ధ వెయ్యిస్థంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నియోజక వర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంపదతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సు కోసం ఈ ఏకాదశి పర్వదినాన్ని విశిష్టంగా జరుపుకోవాలని కోరుకుంటున్నారు. పూజకు ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు, నాయిని దంపతులను పూర్ణ కుంభంతో, వేద మంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ అనంతరం MLA దంపతులను ఆలయ వారధులు శాలువాతో సత్కరించారు. ఆ తర్వాత నాయిని రాజేందర్ రెడ్డి గారు, నీలిమ గారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు స్వహస్తాలతో ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ, వారితో కలిసి భక్తిపూర్వకంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సమాజ అభివృద్ధికి కలిసి పని చేద్దాం

*** సిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

పటాన్ చెరు (గుమ్మడిదల) జూలై 6, సమయం న్యూస్ : సమాజ అభివృద్ధికి అందరూ కలిసి పని చేయాలని సిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజేఆర్ ట్రస్ట్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వానికి వెనుకబడిన వర్గాల హక్కుల సాధనకు జీవితాన్నే అంకితం ఇచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. సమాజాభివృద్ధికి కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, సత్య నారాయణ, వాసుదేవ రెడ్డి, చంద్రారెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సాయి యాదవ్, మురళి యాదవ్, ఉపేందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, రమేష్, సిజేఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





# ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*** రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

కొండపల్లి జూలై6 (సమయం న్యూస్) :రాష్ట్రంలోని ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు సమర్ధవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. (ఎస్. సి. సి. ఎల్.) 2024 25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మార్కెట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్. టి. సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారూ.

## నేడు ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జులై 6 (సమయం న్యూస్) :జూలై 7, సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు, మంగళవారం జులై 8, రోజున మహబూబాబాద్, కేసముద్రం మండలాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఉన్నందున జిల్లా స్థాయి అధికారులందరు క్షేత్రస్థాయిలో అట్టి పనుల్లో నిమగ్నమై ఉన్నందున అందుబాటులో ఉండనందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు ప్రజావాణి రద్దు విషయం గమనించి,దరఖాస్తులతో ఈ సోమవారం కార్యాలయానికి రావద్దని కోరారు.

## ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ లలో తప్పని సరిగా మెనూ అమలు పర్చాలి



*** సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

సూర్యాపేట జూలై 6 (సమయం న్యూస్) : విద్యార్థులకి మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సూర్యాపేట మండలం బాలేంల లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ బియ్యం నాణ్యత పరిశీలించారు. అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు, వంట సామాగ్రి పరిశీలించారు. వంట గదుల నందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి నీటిని విడుదల చేసిన మంత్రి సంధ్యా రాణి





పార్వతీపురం, జూలై 6 (సమయం న్యూస్) :రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఆదివారం తోటపల్లి జలాశయం నుండి ఖరీఫ్ కు నీటిని విడుదల చేశారు. పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని దాదాపు 17 మండలాల్లోని చిన్న నీటిపారుదల ట్యాంకులను నింపడానికి నీటిని విడుదల చేసారు. ఇది ప్రాజెక్ట్ కింద చివర ఆయకట్టు వరకు నీటి నిర్వహణకు సహాయపడుతుంది. ఈ రిజర్వాయర్ ను 1,31,221 ఎకరాల ఆయకట్టును అందించడానికి యోచించగా, ఇప్పటి వరకు 84,033 ఎకరాల ఆయకట్టుకు అందించగలిగారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 13,684 ఎకరాలకు గాను 5,238 ఎకరాలకు, విజయనగరం జిల్లాలో 78,563 ఎకరాలకు గాను 55,443 ఎకరాలకు, శ్రీకాకుళం జిల్లాలో 38,974 ఎకరాలకు గాను 23,351 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. 2024 ఖరీఫ్ సమయంలో, విజయనగరం జిల్లాలో మొత్తం 40,440 ఎకరాలకు కాలువల కింద, 13,133 ఎకరాల అయకట్ కు చెరువుల ద్వారా, పార్వతీపురం మన్యం జిల్లాలో 3754 ఎకరాలు కాలువలు, 2269 ఎకరాల అయకట్ చెరువులు క్రింద, శ్రీకాకుళం జిల్లాలో 14,415 ఎకరాలు కాలువలు, 5372 ఎకరాల అయాకట్ కు కాలువలు ద్వారా సాగునీరు అందించడం జరుగుతోంది. పాత ప్రధాన ఎడమ కాలువ (LMC), ప్రధాన కుడి కాలువ (RMC) మరియు ఓపెన్ హెడ్ ఛానల్స్ కింద 64 వేల ఎకరాల అయకట్టు స్థిరీకరణ జరిగింది. 2025 ఖరీఫ్ లో, కొత్త కుడి ప్రధాన కాలువ కింద సుమారు 84,033 ఎకరాల ఆయకట్టును, పాత తోటపల్లి రెగ్యులేటర్ ఆయకట్ట కింద 64 వేల ఎకరాల స్థిరీకరణకు చర్యలు చేపట్టారు. 2024 25 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం ఎస్ డి ఎం ఎఫ్ (SDMF) గ్రాంట్ కింద కుడి ప్రధాన కాలువలో తుప్పలు తొలగింపు, పూడికలు తొలగింపుకు రూ. 470.72 లక్షలతో అధిక ప్రాధాన్యత నీటిపారుదల పునరుద్ధరణ పనులను మంజూరు చేసింది. ఈ పనులు పురోగతిలో ఉన్నాయి. 2025లో, నిర్వహణకు రూ. 67.60 లక్షలతో 10 పనులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తోటపల్లి రైతుల త్యాగం కారణంగా, ఈ ప్రాజెక్టు మూడు జిల్లాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. లస్కర్ల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని, దీని కోసం శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జంఝువతి, కోటియా సమస్యలపై ముఖ్యమంత్రి ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నారని ఆమె చెప్పారు. పూర్ణపాడు లాబేసు వంతెన త్వరలోనే పూర్తవుతుందని ఆమె తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులకు అడ్డంకులు సృష్టించవద్దని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఆమె విజ్ఞప్తి చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. పార్వతీపురం సబ్ కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూమి సమస్య పరిష్కారమైందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద కొన్ని పనులు మంజూరు చేశామని ఆయన అన్నారు. ఏదైనా పని పెండింగ్‌లో ఉంటే, వాటిని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ రిజర్వాయర్ పర్యాటక అభివృద్ధికి చాలా అనుకూలంగా ఉందని, దాని గురించి ఆలోచిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జల వనరుల సూపరింటెండింగ్ ఇంజనీర్ కెవిఎన్ స్వర్ణ కుమార్, తోటపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ మన్మధరావు, డిప్యూటీ ఇఇ బి గోవిందరావు, రఘు,తోటపల్లి నీటి సరఫరా కమిటీ అధ్యక్షులు పల్లా పాపి నాయుడు, ట్రైకార్ బోర్డు సభ్యులు పువ్వుల లావణ్య, ఇతర అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రఘునందన్ రావును కలిసిన జిన్నారం భాజాపా నాయకులు

పటాన్ చెరు( జిన్నారం), జూలై 6, సమయం న్యూస్ : మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను ఆదివారం జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కలిశారు. ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన రఘునందన్ రావు కలిసి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, శ్రీనివాస్ సీతరాజు,అశోక్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



పటాన్ చెరు(గుమ్మడిదల),జూలై 6, సమయం న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములగోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఏకలవ్య విగ్రహానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డిమాట్లాడుతు ఏకలవ్య వంటి మహానుభావుని జయంతి నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఏకలవ్యని త్యాగం, శ్రమ, శిష్య భావన అందరికీ ఆదర్శమని చెప్పారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఏకలవ్యుడు నిరూపించాడని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు పట్టుదల, నిబద్ధతను అనుసరించాలని అన్నారు. యువత తమ లక్ష్యాలను సాధించేందుకు అంకిత భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఏకలవ్య సంఘం అధ్యక్షుడు వినోద్, సురేందర్ రెడ్డి, నరసింగరావు, భాస్కర్ గౌడ్, సత్యనారాయణ దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ, వాసుదేవరెడ్డి, ఆంజనేయులు,చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, యాదగిరి, సాయి యాదవ్, మురళి యాదవ్,ఏకలవ్య సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు AI ఆధారిత విధానం

అమరావతి:జూలై6 (సమయం న్యూస్) :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుర పాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ కోసం డీప్ టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ దోమల నియంత్రణ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కృత్రిమ మేధస్సు శక్తితో పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (SMoSS) రాష్ట్రంలోని ఆరు ప్రధాన మునిసిపల్ కార్పొరేషన్లలో 66 ప్రాంతాల్లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభించబడుతుంది. SMoSS ప్రధానంగా దోమల బెడదను అరికట్టడం ద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతుంది.అలాగే ఇందుకు సంబంధించి పురపాలక సిబ్బంది పని భారాన్ని తగ్గించడానికి,పట్టణ స్థానిక సంస్థల వ్యయాలను కూడా తగ్గించేందుకు దోహదపడుతుంది. డ్రోన్లు, సెన్సార్లు, హీట్ మ్యాప్స్ మరియు ట్రాప్స్ వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాధనాల సహాయంతో ఈ కార్యక్రమం మరింత సమర్థవంతంగా పర్యవేక్షించ బడుతుంది. గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 16 ప్రాంతాల్లోను, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, విజయవాడలో 28, నెల్లూరులో 7, కర్నూలులో 6 ప్రాంతాల్లో ఈ పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభించ బడుతుంది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్ దీని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఇటీవల ఒక ప్రైవేట్ ఏజెన్సీ అభివృద్ధి చేసిన AI శక్తితో కూడిన SMoSS గురించి అధ్యయనం చేశారు. పైలట్ ప్రాజెక్ట్ భాగంగా ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల్లో ప్రధానంగా దోమలు ఎక్కువ గా ఉండే ప్రాంతాల్లో AI శక్తితో కూడిన స్మార్ట్ దోమ సెన్సార్లు ఏర్పాటు చేయబడతాయి. ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతులు,వాటి లింగం, సాంద్రత, ఉష్ణోగ్రత మరియు తేమను గుర్తించగలవు. ఏదైనా నిర్దిష్ట ప్రాంతంలో దోమల సాంద్రత పరిమితి స్థాయిని మించినప్పుడు SMoSS ఆటోమేటిక్ గా హెచ్చరికలను జారీ చేస్తుంది. ఈ విధంగా సృష్టించబడిన డేటా నిరంతరం కేంద్ర సర్వర్‌కు ప్రసారం చేయబడుతుంది మరియు రియల్ టైమ్ డ్యాష్‌బోర్డ్‌లో ఉంచబడుతుంది. “ఇది మరింత నిశితంగా పర్యవేక్షణను అవకాశం కలిగిస్తుంది,మరియు ప్రభావితమైన ప్రాంతాల్లో వేగవంతమైన ఫాగింగ్ చర్యలు చేసేందుకు దోహదపడుతుంది. ప్రస్తుతం తక్కువ ప్రభావం చూపుతున్న బ్లైండ్ స్ప్రేయింగ్’ ప్రక్రియకు బదులుగా దోమల సమర్థవంతమైన నియంత్రణ కోసం డేటా ఆధారిత విధానం అనుసరించబడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) సెన్సార్లు దోమల సాంద్రతను పర్యవేక్షించి లక్ష్య కేంద్రీకృత కార్యకలాపాలకు మార్గదర్శకత్వం అందిస్తాయి,” అని సురేష్ కుమార్ మరియు సంపత్ కుమార్ వెల్లడించారు. లార్వాసైడ్ చల్లడానికి డ్రోన్లను ఉపయోగించడం వలన తక్కువ రసాయనాల వినియోగం, సమయం మరియు వ్యయంతో విస్తృత ప్రాంతాలను కవర్ చేయడం ద్వారా సమర్థవంతమైన అన్వయనం జరుగుతుంది. సాక్ష్యాధార స్ప్రేయింగ్, రసాయనాల అధిక వినియోగం నిరోధం మరియు ప్రజా ఆరోగ్య భద్రత ప్రోత్సాహనం మొత్తం కార్యకలాపాల్లో ముఖ్య అంశాలు. “మేము కార్యకలాపాలను పూర్తిగా ప్రత్యేక ఏజెన్సీలకు అవుట్‌సోర్స్ చేస్తాము మరియు కార్యాచరణ జవాబుదారీతనం నిర్ధారిస్తూ చెల్లింపు ఫలితాధారితంగా ఉంటుంది.పౌరుల మరియు క్షేత్ర స్థాయి కార్యకర్తల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే మొబైల్ యాప్లికేషన్లు (వెక్టర్ కంట్రోల్ మరియు పురమిత్ర) ద్వారా వాటిని ట్రాక్ చేస్తాము,” అని సురేష్ కుమార్ మరియు సంపత్ కుమార్ తెలిపారు. ఆసుపత్రుల నుంచి మలేరియా, డెంగ్యూ మరియు చికన్‌గున్యా వంటి కేసుల గురించి రోజువారీ రిపోర్టింగ్ కోసం కూడా ఒక వ్యవస్థ ఏర్పాటు చేయబడుతోంది. ఈ డేటా ఆధారంగా లక్ష్య కేంద్రీకృత చర్య కోసం (దోమల) హాట్‌స్పాట్లు గుర్తించబడతాయి. హాట్‌స్పాట్లలో షెడ్యూల్ చేసిన ఫుమిగేషన్ మరియు లార్వా చికిత్స కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. “SMoSS యొక్క ఆశయం మరియు విధానం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటమే. వెక్టర్ల నిరోధం ద్వారా వ్యాధుల నివారణ చోదక శక్తిగా ఉంటుంది,” అని సురేష్ కుమార్ మరియు సంపత్ కుమార్ గుర్తించారు.



## వెంకట్రావు పెట్ లో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

తొగుట జులై 6 (సమయం న్యూస్) : తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని మండలంలోని వెంకట్రావుపేట వేణుగోపాల స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.. ఆలయ కమిటీ చైర్మన్ రాయరావు అరుణ~రఘుపతి రావు, ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో ఆలయం లో శ్రీ వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక అర్చన, తులసి అభిషేకం, ప్రత్యేక పూజాది కార్యక్రమం లు నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయములో తొలి ఏకాదశి సందర్భముగా సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలుపుకుంటూ గ్రామము దిన దిన అభివృద్ధిచెందాలని మన వేణుగోపాల్ స్వామి కృపా కటాక్షాలు అందరిమీదా ఉండాలని స్వామి వారి మంగళ శాసనములు తెలియజేశారు.తీర్థ ప్రసాదాలు అందించారు. తొలి ఏకాదశి సందర్భంగా గ్రామంలో పూర్తి స్థాయిలో ప్రజలు భక్తి శ్రద్దలతో శాఖాహారం తీసుకున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవ అవశేషాల అప్పగింత ప్రక్రియ సజావుగా సాగాలి

- పటాన్చెరు ఏరియా ఆసుపత్రి మర్చురీనీ తనిఖీ చేసిన కలెక్టర్



సంగారెడ్డి జులై6 (సమయం న్యూస్) : పటాన్చెరు మండలం, పాశ మైలారం, సిగాచి పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతుల గుర్తింపు ప్రక్రియ డిఎన్ఏ పరీక్షల ద్వారా కొనసాగుతున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏరియా ఆసుపత్రి లోని మర్చురీ నీ తనిఖీ చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కొనసాగుతున్న డిఎన్ఏ పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అంబులెన్స్ పోలీస్, ఎస్కార్డుతోపాటు మానవ అవశేషాలు అప్పగింత పనులు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చారు. బాధితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకా రాలు అందిస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, అగ్ని మాపక శాఖ, హైడ్రా సిబ్బంది ఇంకా శిథిలాల తొలగింపు ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాగా ఇప్పటివరకు గుర్తించిన 42 మంది మృతులను, సంబంధిత కుటుంబ సభ్యులకు అధికారికంగా అప్పగించడం జరిగింది. ఇంకా 8 మంది గల్లంతైనవారిగా నమోదవగా, వారి DNA నమూనాలకోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన 18 మంది ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు.

## నేడే గ్రీన్ ట్రిబ్యునల్ అధికారుల రాక



పటాన్ చెరు (గుమ్మడిదల), జూలై 6, సమయం న్యూస్ : గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామానికి నేడు గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులు రానున్నారని ఆదివారం కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నల్లవల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాతిపదిక డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా 153రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్రం నుండి డంప్ యార్డ్ విషయంలో విచారణ గురించి నేడు గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులు నల్లవల్లి గ్రామంలో పర్యటించనున్నారు. అధికారులు గ్రామంలోకి వచ్చినప్పుడు గ్రామంలోని రైతులు, గ్రామస్తులు పాల్గొని డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా నివేదనలు సమర్పించాలని నల్లవల్లి మాజీ ఎంపిటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ పాల్గొనాలని ఆయన సూచించారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిటి వరాలు



మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి పటాన్ చెరు( బొల్లారం), జూలై 6, సమయం న్యూస్ : పెద్దల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు పేదలపాలిటీ వరాలని బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ పరిధిలో శుభకర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వాడలో నివసించే వలస కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించడమే కాకుండా మందుల పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. పారిశ్రామిక వాడలో వైద్య శిబిరాలు నిర్వహించడం పేదవారికి గొప్ప వరంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, దినకర్, ప్రవీణ్ రెడ్డి, ఆటో కార్మిక నాయకులు, శుభకర ఆసుపత్రి వైద్య బృందం, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి: కేటీఆర్ డిమాండ్

* తెలంగాణలో తీవ్రమైన యూరియా కొరత
* కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
* బ్లాక్ మార్కెట్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్
* యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపణ
* కేంద్రం నుంచే సరఫరాలో లోటు జరిగిందంటున్న రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాశమైలారం పేలుడు ఘటన..
# 41కి చేరిన మృతుల సంఖ్య

* పాశమైలారం సిగాచీ పేలుడు ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య
* ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ రోజు మరొకరు మృతి
* మృతుల సంఖ్య 41కి చేరినట్లు అధికారుల వెల్లడి
* ఇప్పటి వరకు లభ్యం కాని 9 మంది ఆచూకీ
* కొనసాగుతున్న శిథిలాల తొలగింపు పనులు



సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిణామం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే వ్యక్తి ఆదివారం మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగింది. మరోవైపు, శిథిలాల కింద లభించిన మరో మృతదేహం వివరాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన మరో తొమ్మిది మంది ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగించే పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. తమ వారి జాడ తెలియకపోవడంతో కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి.

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు: భట్టి విక్రమార్క

* ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
* ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
* ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
* పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ
* మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుపతి, కాచిగూడ రూట్లలో 48 స్పెషల్ ట్రైన్స్ : దక్షిణ మధ్య రైల్వే

* ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 48 ప్రత్యేక రైళ్లు
* జులై 9 నుంచి సెప్టెంబర్ 25 వరకు సర్వీసులు
* తిరుపతి, కాచిగూడ, నరసాపూర్ మార్గాల్లో రైళ్లు
* అందుబాటులో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం



ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పలు ముఖ్యమైన మార్గాల్లో మొత్తం 48 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. జులై 9 నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక రైళ్ల వివరాలను పరిశీలిస్తే... తిరుపతి హిసార్ మధ్య 12 సర్వీసులను నడపనున్నారు. ఈ రైళ్లు ప్రతి బుధ, ఆదివారాల్లో అందుబాటులో ఉంటాయి. అదే విధంగా, కాచిగూడతిరుపతి మధ్య 8 రైళ్లు ప్రతి గురు, శుక్రవారాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఇక నరసాపూర్ తిరువణ్ణామలై మార్గంలో అత్యధికంగా 16 ప్రత్యేక రైళ్లను బుధ, గురువారాల్లో నడపనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఈ ప్రత్యేక రైళ్లన్నింటిలో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైళ్ల రాకపోకల సమయాలు, ఇతర పూర్తి వివరాల కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

## అబద్ధాలను గోబెల్స్‌కు మించి
# ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటు : ఉత్తమ్

హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు బాగుంటే భారత రాష్ట్ర సమితి నేతలు ఓర్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. "కుంగిన బ్యారేజీల్లో నీళ్లు ఎత్తిపోయాలా? అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్‌రావుకు అలవాటు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. కన్నెపల్లి, కల్వకుర్తి




వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్‌రావు ఆదివారం మధ్యాహ్నం విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్తమ్ స్పందించారు.

## యూరియా విక్రయంపై
# వెనక్కి తగ్గిన ఫెర్టిలైజర్ డీలర్లు

సూర్యాపేట: యూరియా విక్రయంపై ఫెర్టిలైజర్ డీలర్లు వెనక్కి తగ్గారు. యూరియా విక్రయించవద్దనే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామని, అమ్మకాలు కొనసాగిస్తామని డీలర్లు హామీ ఇచ్చారు. కోదాడలో వ్యవసాయ అధికారులు, ఫెర్టిలైజర్ డీలర్లు మీడియాతో మాట్లాడారు. రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే




ఉద్దేశం తమకు లేదని డీలర్లు చెప్పారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్సిటీలో చెట్ల తొలగింపు..
## స్పష్టత ఇచ్చిన వీసీ జానయ్య

హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగే వనమహోత్సవం కార్యక్రమంపై కొందరు సోషల్‌మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య అన్నారు. యూనివర్సిటీలోని 150 ఎకరాల్లో హెచ్ఎండీఏ సహకారంతో పచ్చదనాన్ని పెంచే విధంగా మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే సుబాబుల్, యూకలిప్టస్ వంటి చెట్లను తొలగించి వాటి స్థానంలో పర్యావరణహితమైన మొక్కలను నాటే కార్యక్రమాన్ని హెచ్ఎండీఏ చేపట్టిందని చెప్పారు. ఆ చెట్లను తొలగిస్తుండటం, అక్కడ జేసీబీలు, ఇతర వాహనాలు ఉండటంతో విద్యార్థులు గందరగోళానికి గురయ్యారన్నారు. కొన్ని వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పెట్టడంతో అవాస్తవాలు ప్రచారమయ్యాయని తెలిపారు. "గత 15 ఏళ్లుగా యూనివర్సిటీలోని




బొటానికల్‌గార్డెన్ నిరాదరణకు గురైంది. ఈ ప్రాంతంలో వాతావరణానికి కీడు చేసే సుబాబుల్, యూకలిప్టస్ చెట్లున్నాయి. దీంతో బొటానికల్ గార్డెన్ ప్రాంతాన్ని మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగే వనమహోత్సవం కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మా యూనివర్సిటీ వేదికగా ప్రారంభిస్తారని శనివారమే సమాచారం అందింది. దీంతో అప్పటికప్పుడు ఉన్న చెట్లను తొలగించే పని చేపట్టాం. తక్కువ సమయం ఉన్నందున విద్యార్థులకు సమాచారం, స్పష్టత ఇవ్వలేకపోయాం"అని వీసీ జానయ్య వివరించారు.

# వరంగల్ భద్రకాళి ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు.. పోటెత్తిన భక్తులు



వరంగల్: ఓరుగల్లు వాసుల ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చిన భక్తులు.. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

# అల్వాల్ పార్కులో కబ్జాలను తొలగించిన హైడ్రా.. కాలనీవాసుల హర్షం

సికింద్రాబాద్: అల్వాల్‌లోని రెడ్డి ఎంక్లేవ్‌లో ఉన్న పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు కబ్జా నుంచి కాపాడారు. ఉద్యానవన స్థలం కబ్జాకు గురైందని కాలనీవాసులు ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి పార్కులోని కబ్జాల తొలగింపునకు చర్యలు చేపట్టారు. గత 25 సంవత్సరాలుగా పార్కు స్థలం కోసం తాము పోరాటం చేస్తున్నప్పటికీ సమస్య అలాగే ఉందని, హైడ్రా రంగంలోకి దిగిన వెంటనే తమకు సత్వర న్యాయం జరిగిందని కాలనీవాసులు పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన 2,600 గజాల



స్థలంపై విచారణ చేసి ఉద్యానవన స్థలంగా అధికారులు నిర్ధరించారని, కబ్జాలు తొలగించి రక్షణగా ఫెన్సింగ్ వేసినట్లు తెలిపారు. పార్కులో కబ్జాలను తొలగించిన హైడ్రా అధికారులకు కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**ఆర్తజన రక్షకుడు, పిలిస్తే పలికే దేవదేవుడు, భక్తుల పాలిట కొంగుబంగారం, వడ్డికాసులవాడు... ఇలా వేంకటేశ్వరస్వామిని భక్తులు వేలపేర్లతో పిలుస్తారు. మనసారా నమ్మి కొలుస్తారు. ఆ స్వామి ఇప్పుడు పదహారు అడుగుల్లో, పసిడికాంతులతో, అభయ- వరద ముద్రలతో దర్శనం ఇస్తున్న క్షేత్రమే స్వర్ణగిరి. వెంకన్న సప్తగిరులు దాటి స్వర్ణగిరిలో కొలువుదీరాడా అని భక్తులు తన్మయత్వం చెందేలా కనిపించే ఆయన రూపం, ఈ దేవాలయం... రెండూ ఎంతో సుందరం, నయనానందకరం.**





స్వర్ణగిరి... అలవైకుంఠాన్ని పోలిన నిర్మాణంతో ఇరవైరెండు ఎకరాల్లో కట్టిన అత్యద్భుతమైన శ్రీవారి దివ్యధామం. పేరుకు తగినట్లుగానే ఇక్కడ స్వామి స్వర్ణమయ కాంతులతో విరాజిల్లుతూ భక్తులకు దర్శనమిస్తాడు. అడుగడుగునా ఆధ్యాత్మికత ఉట్టిపడుతూ, వేంకటనాథుడు కొలువుదీరిన ఈ ఆలయం తెలంగాణ జిల్లా, భువనగిరి శివారులోని మానేపల్లి హిల్స్‌పైన ఉంది.

**శ్రీకారం చుట్టారిలా...**

దేశవ్యాప్తంగా పల్లవ, చోళ, చాళుక్య, హొయసల, విజయనగర, కాకతీయ రాజులు నిర్మించిన ఎన్నో ఆలయాల వైభవాన్ని స్ఫూర్తిగా తీసుకుని రూపొందించిన ఈ స్వర్ణగిరి నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. ఈ క్షేత్రాన్ని మానేపల్లి జ్యువెలర్స్ యజమాని మానేపల్లి రామారావు నిర్మించారు. వేంకటేశ్వరస్వామికి పరమభక్తుడైన రామారావు తన షష్టిపూర్తి అయ్యాక వ్యాపార వ్యవహారాలన్నీ పిల్లలకు అప్పగించి, విశ్రాంత జీవితాన్ని స్వామిసేవకు అంకితం చేయాలనే ఆలోచనతో 2013లో ఇక్కడ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ పనులు మొదలుపెట్టినా అవి వేగంగా సాగక ఆపేశారు. ఇది జరిగిన మూడేళ్లకు రామారావు సతీమణి విజయలక్ష్మి లిఫ్టు కూలడంతో... ప్రమాదానికి గురై కోమాస్థితికి చేరుకోవడంతో కోలుకోవడం కష్టమన్నారు వైద్యులు. ఆమె ఆసుపత్రిలో ఉన్నప్పుడు రామారావు కుమారుడి స్నేహితుడు తిరుపతి నుంచి వస్తూ స్వామి వారి ప్రసాదాన్ని అందించాడట. అప్పుడు, తన భార్య త్వరగా కోలుకుంటే ఎలాగైనా ఆలయాన్ని నిర్మిస్తానంటూ మొక్కుకున్నారట రామారావు. చాలా తక్కువ సమయంలోనే ఆవిడ కోలుకోవడంతో ఇదంతా వేంకటేశ్వర స్వామి దయవల్లే జరిగిందని భావించిన రామారావు కుటుంబం, 2016లో రెండోసారి శంకుస్థాపన చేసి... స్థపతి డీఎన్‌వీ ప్రసాద్ సూచనలతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించింది. ఇది పూర్తయ్యేందుకు ఎనిమిదేళ్లు పట్టిందని వివరిస్తారు రామారావు కుటుంబసభ్యులు. పాంచరాత్ర ఆగమ, తెన్నాచార్య సంప్రదాయాలను అనుసరిస్తూ



నిర్మించిన ఈ ఆలయం తెలంగాణలోని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో హైదరాబాద్ భూపాలపట్నం జాతీయ రహదారి 163కు దగ్గరగా ఉంది.

**నిత్య కల్యాణంతో అలరారుతూ...**

అల్లంత దూరం నుంచి కనిపిస్తూ, నాలుగు గోపురాలతో ఆకట్టుకుంటూ, స్వాగత తోరణంతో, బ్రహ్మరథంతో... భక్తులను స్వాగతిస్తుంది స్వర్ణగిరి. అది దాటితే నాలుగు అడుగుల ఎత్తులో శ్రీవారి పాదాలు దర్శనం ఇస్తాయి. వాటిని తనివితీరా స్పృశించి, అక్కడినుంచి 108 మెట్లు ఎక్కి లోపలికి చేరుకోవాలి. అలా వెళ్లే క్రమంలో దశావతారాల రూపాలూ, గోడలపైన రాసిన గోవింద నామాలూ ఆకట్టుకుంటాయి. వాటిని పరిస్తూ ముందుకు సాగే భక్తులకు ఆనందమండపంలో పసిడి గోపురం నీడన, సుమారు వంద కేజీల నవరత్న ఖచిత స్వర్ణమణిమయ ఆభరణాలను దాల్చి పదహారు అడుగుల్లో వేంకటేశ్వర స్వామి దర్శనమిస్తాడు. తిరుమల తరహాలోనే నిత్య కైంకర్యాలను అందు కుంటున్న శ్రీవారితో పాటుగా శ్రీదేవి భూదేవిలను కూడా పూజించొచ్చు. ఆ తర్వాత అలమేలుమంగ, గోదా దేవి, మదనగోపాల కృష్ణస్వామి, గరుడాళ్వార్, రామానుజాచార్య, శ్రీలక్ష్మి నరసింహస్వామి, భూ వరాహ స్వామి, వకుళమాతలు కొలువైన ఉపాలయాలనూ చూడొచ్చు. 'భక్తులకు తిరుమలను దర్శించుకున్న అనుభూతిని కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ఆలయాన్ని నిర్మించాం. ఇక్కడ వేకువజామున అయిదు గంటలకే స్వామివారికి సుప్రభాత సేవతో ఆలయం తెరుచుకుంటుంది. మళ్లీ రాత్రి తొమ్మిది గంటలకు ఏకాంత పవళింపు సేవలతో పూజా కార్యక్రమాలు ముగుస్తాయి. ఆ దేవదేవుడికి ప్రతిరోజూ ఆర్జిత సేవలతోపాటుగా... తోమాల, పూలంగి సేవలు... సువర్ణ అష్టదళ పద్మార్చన, సువర్ణ పుష్పార్చన తిరుప్పావడ... ఇలా వారమంతా విశేషమైన పూజలుంటాయి. స్వామి అమ్మవార్ల జన్మనక్షత్రం రోజున ప్రత్యేక పూజలతోపాటుగా సహస్రనామార్చన, తీర్థగోష్ఠి చేస్తాం. అదేవిధంగా వైభవోత్సవ మండపంలో రోజూ స్వామివారి కల్యాణం ఉంటుంది. ఇక్కడ ఒకేసారి పన్నెండువందల మంది కూర్చుని ఆ కల్యాణాన్ని చూడొచ్చు. ఇంకా, రోజూ సాయంత్రం మాడవీధుల్లో తిరువీధోత్సవం, సహస్ర దీపార్చనలను చూసి తీరాల్సిందే...' అంటూ వివరిస్తారు నిర్వాహకులు. అలాగే, పవిత్రోత్సవాలూ, వైకుంఠ ఏకాదశికి పదిరోజులపాటు వైకుంఠ ద్వార దర్శనాన్ని అంగరంగ వైభవంగా జరుపుతారు. వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి పాదాలపైన సూర్యకిరణాలు పడే తీరును చూసి తీరాల్సిందే.

**అన్నప్రసాదాలు స్వీకరించేలా...**

స్వర్ణగిరి క్షేత్రం... నాలుగువైపులా ఆకాశాన్నంటే నాలుగు గోపురాలు, నాలుగు వీధులు, నాలుగు మార్గాలతో ఆకట్టుకుంటుంది. వాటికి భువనగిరి కోటను స్ఫూర్తిగా తీసుకుని భువనైక మల్ల, త్రైలోక్యమల్ల, త్రిభువనమల్ల, రాయగజ కేసరి అని పేర్లు పెట్టారు. ఈ ఆలయంలో యాభైనాలుగు అడుగుల ఎత్తులో మానేపల్లి విజయస్తంభాన్నీ ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. సుమారు మూడువందల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఆలయంలో ఇతర విశేషాలూ కనిపిస్తాయి.






* తూర్పు వైపున హంపీరథంపైన ఇరవైఏడు అడుగుల్లో కార్యసిద్ధి హనుమాన్ విగ్రహం భక్తుల్ని ఆకట్టుకుంటుంది. ఆ పక్కనే 1500 కిలోల బరువున్న భారీ జయగంట కనిపిస్తుంది. తిరుమల తర్వాత అలాంటి జయగంట ఇక్కడే ఉండటం విశేషం.
* పశ్చిమం వైపున వంద అడుగుల స్తంభంపైన పదిహేను అడుగుల్లో పంచలోహ గరుడాళ్వార్‌ను దర్శించు కోవచ్చు. అలాగే విమాన గోపురాన్నీ, విమాన వేంకటేశ్వరస్వామినీ, అద్దాల మండపాన్నీ చూసి తీరాల్సిందే.
* నాలుగు మండపాల మధ్య పదివేల చదరపు గజాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన పుష్కరిణిలో శ్రీమన్నారాయణుడు శయనరూపంలో
* కనిపిస్తూ జలనారాయణస్వామిగా పూజలు అందుకుంటున్నాడు.
* ఆలయం పక్కనే ఉన్న వైభవోత్సవ మండపంలోనే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇక్కడే వంటశాల, అన్నదాన సత్రం ఉంటాయి. ఈ సత్రంలో ఒకేసారి రెండువేలమంది కూర్చుని భోజనం చేయొచ్చు.
* స్వర్ణగిరికి వచ్చే భక్తులకోసం కాటేజీలూ ఉన్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించాలనుకుంటే ఆన్‌లైన్‌లోనే సేవలు బుక్ చేసుకోవచ్చు.





# వెలిగే కుండీలు









**ఇంటిని ప్రేమించేవాళ్లు ఆ ఇంటిని మరింత అందంగా ఎలా తీర్చిదిద్దాలా అని నిరంతరం తపన పడుతూ ఉంటారు. ఆ జాబితాలో మీరూ ఉంటే, ఈ గ్లో-పాట్స్ గురించి తెలుసుకోవాల్సిందే. ఎందుకంటే ఇవి చూడ్డానికి సాధారణ పూల కుండీల్లానే అనిపించినా, రాత్రుళ్లు ధగధగా మెరిసిపోతాయి. ఫొటోలుమినిసెంట్ పాలీరెజిన్ అనే ప్రత్యేకమైన మెటీరియల్‌తో తయారైన ఈ కుండీలకు ఏ ఛార్జింగ్ అవసరం లేదు. ఇంటా, బయటా ఎక్కడైనా అలంక రించుకోవచ్చు.**

## రెండో ఇన్నింగ్స్ లో
# రూట్ అవుటైంది నోబాల్ కా..?



భారత్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఔటైన తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. భారత బౌలర్ అకాశ్ దీప్ వేసిన బంతికి రూట్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే, టీవీ రిప్లేలలో అది స్పష్టమైన 'బ్యాక్ ఫుట్ నో బాల్' అని తేలడంతో అంపైరింగ్ తప్పిదంపై పెద్ద దుమారం రేగింది. ఈ ఘటన నాలుగో రోజు ఆట ముగియడానికి కొన్ని క్షణాల ముందు చోటుచేసుకుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ తడబడుతోంది. ఇప్పటికే సిరాజ్, అకాశ్ దీప్‌ల ధాటికి కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన జో రూట్ (6) పరుగుల వద్ద అకాశ్ దీప్ వేసిన అద్భుతమైన బంతికి వెనుదిరిగాడు. బంతి నేరుగా వికెట్లను గిరాటేయడంతో రూట్ నిరాశగా పెవిలియన్ చేరాడు. అయితే, రూట్ వెళ్ళిపోయిన తర్వాత కామెంటరీ బాక్సులో ఉన్న బీబీసీ కామెంటేటర్ అలీసన్ మిచెల్ ఈ విషయాన్ని గుర్తించారు. రిప్లేలను పరిశీలించిన ఆమె, "అకాశ్ దీప్ బౌలింగ్ వేసే సమయంలో అతని వెనుక పాదం రిటర్న్ క్రీజ్‌ను దాదాపు రెండు అంగుళాల మేర దాటింది. ఇది స్పష్టమైన నో బాల్, కానీ అంపైర్లు దీనిని గమనించలేదు" అని వివరించారు.

## ఆకాశ్ దీప్ విజృంభణ..
# విజయానికి 5 వికెట్ల దూరంలో టీమిండియా

* ఎడ్జ్ బాస్టన్ టెస్టు
* రెండో టెస్టులో గెలుపు దిశగా దూసుకెళుతున్న టీమిండియా
* అద్భుత బౌలింగ్‌తో విజృంభించిన పేసర్ ఆకాశ్ దీప్
* నాలుగు కీలక వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన భారత పేసర్
* 123 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఇంగ్లండ్



ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా చారిత్రక విజయం దిశగా దూసుకెళుతోంది. భారత పేసర్ ఆకాశ్ దీప్ నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లండ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఐదో రోజు ఆటలో భారత బౌలర్ల ధాటికి ఇంగ్లీష్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీంతో ఆతిథ్య జట్టు ఓటమి అంచున నిలవగా, భారత్ గెలుపుకు కేవలం ఐదు వికెట్ల దూరంలో నిలిచింది. అంతకుముందు వర్షం కారణంగా ఐదో రోజు ఆట కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. భారత్ నిర్దేశించిన 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను ఆకాశ్ దీప్ ఆరంభం నుంచే దెబ్బతీశాడు. తన పదునైన బౌలింగ్‌తో బెన్ డకెట్ (25), ఓలీ పోప్ (24), జో రూట్ (6), హ్యారీ బ్రూక్ (23) వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ చేర్చాడు. ముఖ్యంగా ఒకే స్పెల్‌లో ఇంగ్లండ్ టాప్ ఆర్డర్‌ను బెంబేలెత్తించాడు. అతనికి మహమ్మద్ సిరాజ్ కూడా తోడవడంతో ఇంగ్లండ్ 123 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. సిరాజ్ ప్రమాదకర ఓపెనర్ జాక్ క్రాలీని డకౌట్‌గా వెనక్కి పంపాడు. తాజా సమాచారం అందేసరికి ఇంగ్లండ్ 5 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (18), వికెట్ కీపర్ జేమీ స్మిత్ (22) క్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ విజయానికి ఇంకా 485 పరుగులు అవసరం కాగా, భారత్ గెలుపు లాంఛనమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. తొలి ఇన్నింగ్స్‌లోనూ ఆకాశ్ దీప్ 4, సిరాజ్ 6 వికెట్లతో రాణించిన విషయం తెలిసిందే.

## అది పూర్తిగా వారి వ్యక్తిగతం..
### దీపికా పదుకొణె డిమాండ్‌పై రష్మిక కామెంట్స్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె వర్కింగ్ అవర్స్ ఎక్కువగా ఉన్న కారణంగా ఓ పెద్ద ప్రాజెక్ట్‌ను వదులుకున్నారంటూ కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే పలువురు స్టార్ హీరో హీరోయిన్స్ స్పందించారు. తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. తాజాగా నటి రష్మిక సైతం ఈ అంశంపై పెదవి విప్పారు. పని వేళలనేవి పూర్తిగా చిత్రబృందానికి సంబంధించిన విషయం అన్నారు. నటిగా తాను ఆయా పరిశ్రమలకు తగిన వర్కింగ్ అవర్స్‌లో పని చేస్తున్నానని వెల్లడించారు. ''నేను వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్నా. దక్షిణాది చిత్ర పరిశ్రమల్లో ఉద్యోగుల మాదిరిగానే ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ వర్కింగ్ అవర్స్ ఉంటాయి. షూట్ తర్వాత కుటుంబసభ్యులతో సమయం కేటాయించడం, డిన్నర్, నిద్ర, మళ్లీ ఉదయాన్నే లేచి షూట్‌కు వెళ్లడం ఇదే పని. కానీ, బాలీవుడ్‌లో అలా ఉండదు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ షిఫ్ట్ ఉంటుంది. సుమారు 12 గంటలు పని చేయాలి. ఒక నటిగా ఈ రెండు రకాల వర్కింగ్ అవర్స్‌లో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా''. ''ఇప్పుడు దేశం మొత్తం అనువైన పనిగంటల గురించి చర్చిస్తుంది. కానీ, అది పూర్తిగా ఒక బృందానికి సంబంధించిన వ్యక్తిగత విషయమని నా అభిప్రాయం. వారికి ఏ విధమైన పనిగంటలు ఉపయోగపడతాయో టీమ్‌లోని సభ్యులందరూ కలిసి చర్చించుకోవాల్సి ఉంటుంది. ప్రతి సినిమాకు సంబంధించి టీమ్ మధ్య ఇలాంటి చర్చ జరగాలి. వారు ఎన్ని గంటలు పని చేయాలనుకుంటున్నారో చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఎలాంటి షిఫ్ట్‌లో వర్క్ చేయాలనుకుంటున్నామో దర్శకుడికి చెప్పడంలో ఎలాంటి తప్పు లేదు'' అని రష్మిక తెలిపారు. సినిమా షూటింగ్ అన్నాక కొన్నిసార్లు పనివేళలతో సంబంధం ఉండదని ఆమె చెప్పారు. ఒక్కోసారి రెండు లేదా మూడు రోజులపాటు సెట్‌లోనే ఉండాల్సి వస్తుందని ఆమె తెలిపారు. ఆ సమయంలో నిద్ర కూడా ఉండదన్నారు.




# కిల్లింగ్ లుక్స్



యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పుత్. తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది. అయితే ఫస్ట్ మూవీ హిట్టైనా ఆ తర్వాత మాత్రం వరుసగా నిరాశపరిచాయి. ఎన్టీఆర్: కథానాయకుడు, ఆర్డీఎక్స్‌లవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో చాన్స్‌కొట్టేసింది. కానీ వీటిలో 'మంగళవారం' తప్ప మిగిలినవేవి హిట్ కాలేదు. తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ఇక ప్రస్తుతం ఆది సాయి కుమార్ హీరోగా చేస్తున్న కిరాతక సినిమాలో నటిస్తుంది పాయల్. దీంతోపాటు తమిళ్ లో గోల్ మాల్, ఏంజెల్ అనే రెండు మూవీలు లైన్‌లో ఉన్నాయి. ఇక సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటూ అందాల ఆరబోతతో రచ్చ చేస్తుంది ఈ చిన్నది. లేటెస్ట్ గా పాయల్ గ్లామర్ షో చేస్తూ షేర్ చేసిన ఫొటో షూట్ ఫాలోవర్స్ ని పిచ్చెక్కిపోయేలా చేసింది. బ్లాక్ కలర్ స్లీవ్ లెస్ జాకెట్, డెనిమ్ షార్ట్ తో ఆడియన్స్ కి కనువిందు చేస్తుంది. అంతేకాదు ఆ గ్లామర్ షోకి తోడు అమ్మడి ఓర చూపులు కుర్రాళ్లకు మెంటల్ ఎక్కించేస్తున్నాయి. ఐతే రానున్న సినిమాలతో అయినా పాయల్ కి సక్సెస్ వచ్చి తద్వారా మరిన్ని అవకాశాలు రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.

# మీ వల్లే ఐడెంటిటీ



చాలా రోజులుగా సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్న టాలీవుడ్‌బ్యూటీ సమంత.. ప్రస్తుతం సెకండ్ఇన్నింగ్స్‌స్టార్ట్‌చేసింది. ఒకవైపు హీరోయిన్‌గా రాణిస్తూనే మరోవైపు నిర్మాతగా మారింది. ఇటీవల ట్రాలాలా పిక్చర్స్‌పై 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సామ్.. అందులో కీలక పాత్రలో నటించి 'మాయ' చేసింది. కాగా.. శేఖర్‌కమ్ముల తెరకెక్కిస్తున్న ఒక ఫిమేల్ ఓరియెంటెడ్‌సినిమాలో సమంతనే హీరోయిన్‌గా నటిస్తుందని టాక్‌వినిపిస్తోంది. ఇక నిత్యం సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ .. తాజాగా యూఎస్‌లో జరిగిన తానా 2025 కాన్ఫరెన్స్ లో ఎమోషనల్ అయ్యింది. 'నేను తానా గురించి ప్రతి సంవత్సరం వింటూనే ఉంటా. మొదటి సినిమా 'ఏ మాయ చేశావే' నుంచి నాపై మీరు ప్రేమ చూపిస్తున్నారు. నాకు ఒక ఐడెంటిటీ, ఒక ఇల్లు.. నేను ఇక్కడే ఉండాలనే ఫీలింగ్ అందించింది మీరే. నేను ఏ భాషలో ఏ సినిమా చేసినా ముందుగా తెలుగు ఫ్యాన్స్ గురించే ఆలోచిస్త. నా 'ఓ బేబీ' చిత్రం అమెరికాలో మిలియన్ డాలర్లు కలెక్షన్ చేసినప్పుడు చాలా ఆశ్చర్యపోయా. మీరు భౌగోళికంగా ఎంత దూరం ఉన్నా ఎప్పుడూ నా హృదయంలోనే ఉంటారు' అంటూ కన్నీళ్లతో తన స్పీచ్‌ని ముగించింది.



”

నటి సంయుక్త ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక అందమైన చిత్రాన్ని షేర్ చేసింది, అది అందరి దృష్టిని ఆకర్షించింది. పాస్టెల్ టోన్ చీరలో క్లిష్టమైన పనితనం మరియు సూక్ష్మమైన మెరుపుతో ఆమె నిర్మలంగా మరియు సొగసైనదిగా కనిపిస్తుంది.

# వర్క్ అవుట్ కాదని..!




నితిన్, వేణు శ్రీరామ్ తాజా కాంబో చిత్రం తమ్ముడు. దిల్‌రాజ్ నిర్మాత, లయ కీలక పాత్ర పోషించడంతో మూవీపై అంచనాలు ఏర్పడ్డాయి. కానీ ఇటీవల థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. అయితే ఈ సినిమా కథను డైరెక్టర్ వేణు శ్రీరామ్ ముందుగా నేచురల్ స్టార్ నానికి వినిపించాడట. నేచురల్ స్టార్ తో వేణు శ్రీరామ్ అప్పటికే ఎంసీఏ మూవీ చేశాడు. ఆ డైరెక్టర్ మీద హీరోకు నమ్మకం కూడా ఉంది. అయినప్పటికీ నాని ఆ ప్రాజెక్టుకు నో చెప్పాడు. ఇతర సినిమాల్లో బిజీ కారణంగానే నాని ఆ ప్రాజెక్టును వదులుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. తీరా సినిమా రిలీజ్ అయ్యాక చూస్తే రిజల్ట్ తేడా కొట్టేసింది. సుదీర్ఘ కెరీర్ ఉన్నప్పటికీ సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న నితిన్ మూవీ కోసం పడిన కష్టం అంతా వృధా అయింది. ఇది వర్క్ అవుట్ కాదని నాని కావాలనే ప్రాజెక్టును వదులుకున్నాడని విశ్లేషిస్తున్నారు. ఇతర ప్రాజెక్టుల్లో బిజీ కారణంగానా? లేక కావాలనే నానీ ఈ మూవీని వద్దనుకున్నారా? అనే విషయాల్లో ఏది నిజం అన్నది పక్కన పెడితే ఆయన డెసిషన్ మేకింగ్‌ని సూపర్ అంటున్నారు ఆడియన్స్.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.